ఆమె పాలుత్రాగే తన శిశువుతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వద్దకు రాగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఆ శిశువును తన ఒడిలో కూర్చోబెట్టుకున్నారు, అయితే ఆ శిశువు ఆయన దుస్తులపై మూత్రం పోసాడు, వెంటనే ఆయన నీటిని తెప్పించి దానిపై చిలకరించారు, దానిని (వస్త్రాన్ని) కడగలేదు

ఉమ్మె ఖైస్ బింత్ మిహ్సన్ రదియల్లాహు అన్హా ఉల్లేఖన: ఆమె పాలుత్రాగే తన శిశువుతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వద్దకు రాగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి
వసల్లమ్ ఆ శిశువును తన ఒడిలో కూర్చోబెట్టుకున్నారు, అయితే ఆ శిశువు ఆయన దుస్తులపై మూత్రం పోసాడు, వెంటనే ఆయన నీటిని తెప్పించి దానిపై చిలకరించారు, దానిని (వస్త్రాన్ని) కడగలేదు.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఉమ్మే ఖైస్ బింత్ మిహ్సన్ రదియల్లాహు అన్హా, అన్నం తినడం ప్రారంభించని తన చిన్న కుమారుడితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వద్దకు వచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ అతడిని తన ఒడిలో కూర్చోబెట్టుకున్నారు, అప్పుడు ఆ బాలుడు ఆయన దుస్తులపై మూత్రం పోసాడు. దాంతో ఆయన నీటిని తెప్పించి, తన వస్త్రంపై చిలకరించారే గానీ, దానిని కడగలేదు.

https://sunnah.global/hadeeth/te/show/3529